ChimataMusic.com

# సురుచిర సుందరవేణి.. మధుమయ మంజులవాణి..

**చిత్రం: ముద్దుల కృష్ణయ్య (1986)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీత రచయిత: C నారాయణ రెడ్డి**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

సురుచిర సుందరవేణి..

మధుమయ మంజులవాణి..

ఆ అ ఆ ఆ..

సురుచిర సుందరవేణి..

మధుమయ మంజులవాణి..

ప్రణయ వేదమాలపించనీ..

హృదయ రమ్య మదన సీమ పాలించనీ.. నిను లాలించనీ!!

సురుచిర సుందరవేణి..

మధుమయ మంజులవాణి..

ప్రణయ వేదమాలపించనీ..

హృదయ రమ్య మదన సీమ పాలించనీ.. నిను లాలించనీ!!

సురుచిర సుందరవేణి..

మధుమయ మంజులవాణీ!!

## చరణం 1:

గళభాస్వర లలితస్వర పద సుందర లయ బంధుర చలనమ్ములో సాగిపోనీ..

రజనీకర హిమశీఖర సుమనోహర కిరణాంతర రసడోలలో ఊగిపోనీ..

జలరాశులన్నీ చెలరేగినా.. విలయాగ్నులన్నీ విషమించినా..

జగదేకవీరుడనై ఏలుకోనీ.. నిన్నేలుకోనీ!!

సురుచిర సుందరవేణి..

మధుమయ మంజులవాణి..

ప్రణయ వేదమాలపించనీ..

హృదయ రమ్య మదన సీమ పాలించనీ.. నిను లాలించనీ!!

సురుచిర సుందరవేణి..

మధుమయ మంజులవాణీ!!

## చరణం 2:

ప్రతి దృశ్యం శతపత్రం, ప్రతి వచనం శృతి రుచిరం, బ్రతుకంత ప్రసరించిపోనీ..

ప్రతి కణమొక మణి ముకురం, ప్రతి కలయిక మధు మధురం, ప్రణయాబ్ధి ఉప్పొంగిపోనీ..

పలనాటి వీరా.. కలభాషణా..

నా బాలచంద్రా.. నవ మోహనా..

మాంచాలనై నేనుండిపోనీ.. మది నిండిపోనీ!!

సురుచిర సుందరవేణి..

మధుమయ మంజులవాణి..

ప్రణయ వేదమాలపించనీ..

హృదయ రమ్య మదన సీమ పాలించనీ.. నిను లాలించనీ!!

అహాహహ అహాహహహహ్..

అహాహహ అహాహహహహ్..

**అహహహ అహహహహ్..**

**అహహహ అహహహహ్..**